Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా... దీపావళి... సంక్రాంతి...
క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్
ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 262

పేజీలు : 6 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

సోమవారం 26 ఫిబ్రవరి 2024





## అభినందనలు....

జనహితమే అభిమతంగా...
ప్రజాసేవే పరమావధిగా... నిరూపమాన మీ సేవానిరతి...
తెలుగుదేశం పార్టీలో తిరుగులేని మీ విఖ్యాతి
క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళే
మీ నాయకత్వ పటిమకు అసలు సిసలైన గుర్తింపు లభించడం
హర్షణీయం... అభినందనీయం....

వేమూరు అసెంబ్లీ నియోజకవర్గానికి
మరోసారి తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్ధిగా
మీ నాయకత్వ పటిమకు అసలు సిసలైన గుర్తింపు లభించడం
**శ్రీ నక్కా ఆనందబాబు గారి** అభ్యర్థిత్వాన్ని
ఖరారు చేయటం అభినందనీయం....



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి**
జనసేన పార్టీ అధ్యక్షులు **శ్రీ పవన్ కళ్యాణ్ గారికి**
హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ....



మరొకసారి అమాత్యులుగా రాష్ట్ర ప్రజలకు
మీ సేవలందించాలని కోరుకుంటూ....

## వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ
## కార్యకర్తలు, నాయకులు, అభిమానులు

# రాబోయే రోజుల్లో విశాఖ నుంచే పరిపాలన

● వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి



**విశాఖపట్నం,కలంకౌంటర్ :** విశాఖ నగరం చాలా ప్రశాంతమైన నగరమని వైఎస్సార్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. విశాఖలో ఆదివారం ఉదయం ఆయన ఫ్లోటింగ్ బ్రిడ్జిని సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లోటింగ్ బ్రిడ్జి వల్ల పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పలు బీచ్‌ల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేసిందని, విశాఖపట్నం చాలా ప్రశాంతమైన నగరం అన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ పరిపాలన రాజధానిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తున్నారు. విశాఖ నుంచి ప్రభుత్వం నడుస్తుందని, పర్యాటక అభివృద్ధికి ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణమే ఉదాహరణ అన్నారు. విశాఖ బీచ్‌లో కోటి అరవై లక్షల రూపాయలతో ఫ్లోటింగ్ బ్రిడ్జిని పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చాం. పర్యాటకులను ఆకర్షించేలా విశాఖను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత

● కవితకు ఘనస్వాగతం పలికిన ముంగండ గ్రామ ప్రజలు





**కోనసీమ,కలంకౌంటర్ :** ముంగండ పి గన్నవరం మండలం ముంగండ గ్రామంలో 400 సంవత్సరాల చరిత్రకలిగిన గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని కోనసీమలోని అత్యద్భుత ఆలయంగా పునఃప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో అర్చకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ముత్యాలమ్మ అమ్మవారి దయ ముంగండ గ్రామస్తులపైన అలాగే ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల పైన కచ్చితంగా ఉంటుందని రెండు రాష్ట్రాలు అమ్మవారి దయవల్ల అభివృద్ధి చెందుతాయని కవిత అన్నారు.ముంగండ గ్రామం ఎంతో ఘన చరిత్ర కలిగిన గ్రామమని కవిత చెప్పారు.

# ఆంగ్లం అంటే భయం వద్దు



**తిరువూరు,గానుగపాడు,కలంకౌంటర్ :** ప్రపంచంలో మాట్లాడేభాషల్లో ఆంగ్లందే అగ్రస్థానమని,అరు నెలలు గట్టిగా శ్రమిస్తే ఆంగ్లంపై పట్టు సంపాదించవచ్చని ఆంగ్ల భాషా ఉపాధ్యాయ సంఘ కన్వీనర్ యం.రాం ప్రదీప్ తెలిపారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, గానుగపాడు, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, తిరువూరులలో పది విద్యార్థులకు నిర్వహించిన ఆంగ్లంపై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏదైనా ఇతర భాష నేర్చుకునే క్రమంలో తప్పులు దొర్లడం సహజమని,భయం లేకుండా మాట్లాడితేనే ఆంగ్ల భాష పై పట్టు వస్తుందని తెలిపారు. అనంతరం పదవ తరగతిలో ఇంగ్లీష్ పరీక్ష రాసే విధానాన్ని వివరించారు. సంఘ ప్రతినిధులు జయ శ్రీ,పద్మావతి,శారద భాను,మోహన్ తదతరులు పాల్గొన్నారు.

# ధర్నా..



**జగ్గంపేట,కలంకౌంటర్ :** తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలంలో శ్రీ కలియగ దైవం వెంకటేశ్వర స్వామి పుణ్యక్షేత్రం తంటికొండ వెళ్లే ప్రధాని రహదారి అధ్వానంగా ఉందని తంటికొండ ప్రతి శనివారం వేలాది భక్తులు శనివారం దర్శనం చేసుకుని పాదయాత్రలు కూడా చాలా ఎక్కువగా చేస్తున్నారు పాదయాత్రలు చేస్తున్న భక్తులకు రాళ్లు గుచ్చుకొని చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్బందికరంగా వాహనాలు కూడా గోతుల్లో పడే అదుపుతప్పి ప్రమాదాల గురవుతున్న సందర్భంగా గోకవరం మండలం బిజెపి పార్టీ పిలుపుమేరకు మండల అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు బత్తుల వెంకన్న బాబు ప్రధాన కార్యదర్శి ఇంకోటి బాపన్న దొర అడపా దొరబాబు కాకి మణికంఠ కుమార్ పిల్లా సత్యనారాయణ బిజెపి పార్టీ కార్యకర్తలు త0టి కొండ గ్రామ ప్రజలు రోడ్డు మీద ధర్నా నిర్వహించారు

# ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన హోంమంత్రి తానేటి వనిత







**గోపాలపురం,కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తోందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం వేల్లచింతలగూడెం వాసులకు ఆదివారం హోంమంత్రి ఇళ్ల పట్టాలను అందజేశారు. 144 కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేశారు. అర్హులై ఉన్న ఎవరైనా మిగిలి ఉన్నా అందరికీ పంపిణీ చేస్తామని.. ఇది నిరంతర ప్రక్రియ అని హోంమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుందని.. జగనన్న కాలనీల నిర్మాణంతో ఊళ్లకు ఊళ్లు ఏర్పడుతున్నాయన్నారు. ఇళ్లు లేని పేదలు ఎవరూ ఉండకూడదని ఇప్పటికే 32 లక్షల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 25 లక్షల మందికి ఇళ్లు ఇస్తామని చెప్పినప్పటికీ.. మ్యానిఫెస్టోలో చెప్పిన దానికంటే మిన్నగా అమలు చేశామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ హోం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ సచివాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే సింహాద్రి..



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండలంలోని పెద ప్రోలు గ్రామం లో నూతనముగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని అవినీగడ్డ శాసనసభ్యులు శ్రీ సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు ..ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పోలిమెట్ల ఏసుబాబు, సచివాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి రామ కోటేశ్వరరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు..

# ఎన్నికలలో మా వ్యూహం మాకుంది : ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి



**విజయవాడ,కలంకౌంటర్ :** తెలుగుదేశం -జనసేన పార్టీల పొత్తులపై ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎన్నికలలో మా వ్యూహం మాకుందని అన్నారు. బూత్ లెవల్ నుంచి పార్టీ బలోపేతం పని చేస్తున్నామని, పొత్తులకు సంబంధించి అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. కేంద్రం పెద్దల ఆదేశాల మేరకే మేము పోటీ చేసే స్థానాలు ఖరారవుతాయని పేర్కొన్నారు. టీడీపీ, జనసేన అన్ని సీట్లు ఇంకా ప్రకటించ లేదని, బీజేపీ అధిష్టానం పొత్తు ఖరారు చేశాక పోటీ చేసే సీట్లపై ఆలోచన చేస్తామన్నారు. అప్పటి వరకు బీజేపీ175 ఎమ్మెల్యే, 25 ఎంపీ సీట్లలో పోటీ చేసేలా పని చేస్తుందని పురందేశ్వరి స్పష్టం చేశారు.

# కడియం నర్సరీలకు కేసీఆర్ అండగా నిలిచారు

● "తెలంగాణలో హరితహరం కొనసాగించాలి ● కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత








**రాజమండ్రి రూరల్,కలంకౌంటర్ :** దేశంలోనే గాక ప్రపంచంలో ఎంతో గుర్తింపు పొందిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ రంగానికి తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో తోడ్పాటు ఇచ్చారని ఆయన కుమార్తె ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఆదివారం ఆమె కడియం నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా కడియపులంక శ్రీ సత్యదేవ నర్సరీలో విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లాది రూపాయలతో మొక్కలను కడియం నర్సరీల నుండి కొనుగోలు చేసిందన్నారు. ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో ఈ నర్సీలు విస్తరించి ఉండటం అభినందనీయమన్నారు. దేశంలో ఏ మూలకెళ్ళినా కడియం నర్సరీ మొక్కలు కనిపిస్తుంటాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చదనంతో విరాజిల్లేలా కెసిఆర్ అద్భుతమైన హరితహారం కార్యక్రమం నిర్వహించినట్లు కవిత పేర్కొన్నారు. ఈ పథకాన్ని నూతన ప్రభుత్వం కొనసాగించి తెలంగాణలో పచ్చదనం పెంపొందించడంతోపాటు కడియం నర్సరీ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఈ నర్సరీ మొక్కల ప్రత్యేకతలు వాటి పెంపకం తీరుతెన్నులను నర్సరీ రైతులు పుల్లా ఆంజనేయులు, వీరబాబు, రాజశేఖర్ లు వివరించారు. పలు మొక్కలను చూసి కవిత ముచ్చట పడ్డారు. వాటితో ఫోటోలు తీసుకున్నారు. అనంతరం పుల్లా చంటి నర్సరీని సందర్శించారు.ఆ నర్సరీలో ఏర్పాటు చేసిన అయోధ్య రామ మందిరం కూర్పు ను పుల్లా పెద్ద సత్యనారాయణ కవితకు చూపించారు. అలాగే పల్ల వెంకన్న నర్సరీని కవిత సందర్శించారు. ఇప్పటికే ఈ నర్సరీలో పలు రకాల మొక్కలు తమ గార్డెన్ లో ఉన్నాయన్నారు.నర్సరీలో పలు విదేశీ స్వదేశీ మొక్కలను తిలకించారు. కవితకు తొలుత నర్సరీ రైతులు పల్ల సత్తిబాబు, సుబ్రహ్మణ్యం, గణపతి, వెంకటేష్,వినయ్ లు మొక్కను ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

● రాష్ట్రస్థాయి రవాణా శాఖ సాంకేతిక అధికారుల సంఘం అధ్యక్షుడు టి.దుర్గాప్రసాద్ రెడ్డి




**విజయవాడ,కలంకౌంటర్ :** రవాణా శాఖలో అత్యంత కీలకమైన సాంకేతిక అధికారుల సంఘం ఎన్నికలు బెంజ్ సర్కిల్ సమీపంలో ఒక హోటల్లో ఆదివారం జరిగాయి. ఎన్నికల అధికారిగా ఎన్జీవో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎండి ఇక్బాల్ వ్యవహరించారు. రాష్ట్ర సంఘానికి నూతన కార్యవర్గంలో 27 పదవులకు 26 మంది ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఒక్క ప్రధాన కార్యదర్శి పదవికి మాత్రం ఎన్నిక జరిగింది. ఈ పోటీలో 56 ఓట్ల ఆధిక్యతతో ఆర్. ప్రవీణ్ కార్యనిర్వహక కార్యదర్శిగా గెలుపొందగా, అధ్యక్షులుగా టి. దుర్గాప్రసాద్ రెడ్డి, సహాధ్యక్షులుగా వై. పూర్ణచంద్రరావు, వై. ప్రసాద్, టీవీఎన్ సుబ్బారావు, జి. సత్యం నాయుడు, ఉపాధ్యక్షులుగా జి. తిమ్మరుసు నాయుడు, జి. భాస్కరరావు, జి. నాగ మురళి, ఆర్. సుధీర్ కార్యనిర్వాహక కార్యదర్శితో సహా ఐదుగురు సంయుక్త కార్యదర్శులు, కోశాధికారిగా సిహెచ్ రాంబాబు సహా ఇతర కార్యవర్గ సభ్యులు పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఏపీ జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు, కార్యదర్శి కె.వి. శివారెడ్డి ఎన్జీవో సంఘం రాష్ట్ర కోశాధికారి రంగారావు తో పాటు సంఘంలోని వివిధ జేఏసీల నాయకులు అభినందించారు. నూతన కార్యవర్గం ఉద్యోగుల సమస్యల పట్ల వేగంగా స్పందించాలన్నారు. నూతనంగా పదవులు పొందిన నాయకులు మరింత బాధ్యతాయుతంగా పదవులు నిర్వహించి కార్యవర్గానికి మంచి పేరు తెచ్చేలా ఉండాలన్నారు. పరిశీలకులుగా ఆర్. శ్రీనివాసులు, సహాయ ఎన్నికల అధికారిగా పి. రాజశేఖర్ వ్యవహరించారు. ఈ కార్యవర్గం ఎన్నికైన నాటి నుంచి మూడేళ్ల పాటు పదవీ బాధ్యతల్లో కొనసాగుతుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన రవాణా శాఖ సాంకేతిక విభాగం అధికారులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీ హక్కులను పరిరక్షించాలని బోండా ఉమ నిరసన దీక్ష

**విజయవాడ,కలంకౌంటర్ :** బీసీ హక్కులను పరిరక్షించాలని, నాగ వంశీ సాధికారిత కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం సీనియర్ నేత బోండా ఉమామహేశ్వరరావు విజయవాడలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయమని జగన్ ఒప్పుకున్నారని, కనీసం 30 సీట్లలో విజయం కోసం అడ్డదారులు తొక్కుతున్నారని విమర్శించారు. నియోజకవర్గాల ఇన్ ఛార్జిలు అంటూ నియమించారని, ఎమ్మెల్యేలను, మంత్రులను మరో నియోజకవర్గానికి బదిలీ చేశారని అన్నారు. ఇప్పుడు వైవి సుబ్బారెడ్డి ఇన్‌ఛార్జ్‌లు ఎమ్మెల్యే అభ్యర్థులు కాదని అంటున్నారని, సీఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని ఈ బదిలీలే చెబుతున్నాయని బోండా ఉమ అన్నారు. జగన్మోహన్ రెడ్డి అవినీతి వల్ల రాష్ట్రం అన్ని విధాలా నాశనం అయ్యిందన్నారు. బీసీ కార్పొరేషన్‌కు నిధులు లేవని, స్కాలర్ షిప్‌లు లేవని, నిధులు మళ్లించి బీసీలను నయవంచన చేసిన జగన్‌కు బుద్ధి చెప్పాలని పిలుపిచ్చారు. సీఎం నిజ స్వరూపం ప్రజలకు అర్థమైందన్నారు. ఎన్ని మాయలు చేసినా జగన్ మళ్లీ అధికారంలోకి రావడం కలేనన్నారు. చంద్రబాబు , పవన్ కళ్యాణ్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బోండా ఉమమహేశ్వరరావు అన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మా మద్దతు టిడిపి కే

● మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నేతలు ● ప్రజలను చేసిన మోసాలను ఎండగడుతూ జగ్గూ భాయ్ తిరస్కార పత్రం పేరున శీర్షిక ఆవిష్కరణ ● రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటన●● రాష్ట్ర అధ్యక్షులుగా మరల ఫారూఖ్ షిబ్లీ ఏకగ్రీవంగా ఎన్నిక ● రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో యం.హెచ్.పి.యస్. ఏకగ్రీవ తీర్మానం



**విజయవాడ,కలంకౌంటర్ :** గద్దెనెక్కడం కోసం రాష్ట్రంలోని యస్సీ, యస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు ప్రతి వర్గాన్ని తప్పుడు హామీలు, వైసిపి ప్రభుత్వ అన్యాయాలను, దౌర్జన్యాలను ప్రశ్నించినవారిపై భౌతిక దాడులకు పాల్పడుతూ సంక్షేమంమాటున రాష్ట్రాన్ని సంక్షోభంలోకి వైసిపి ప్రభుత్వం నెట్టివేసింది. వైసిపి చేపట్టిన ఈ దమనకాండపై రాష్ట్ర వ్యాప్తంగా అనునిత్యం మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పోరాటాలను సాగిస్తూ బాధితులకు అండగా నిలుస్తోంది. ఇందులో భాగంగా ప్రధానంగా దుల్హన్ పథకం, విదేశీ విద్య, వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు అంశాలపై గౌరవ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను దాఖలు చేసి, వీటి విజయంతో జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టుగా మారాయి. అలాగే కర్నూలు హాజిరా అత్యాచారం, నంద్యాల అబ్దుల్, మిస్బాల ఆత్మహత్యా ఉదంతాల విషయంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పోరాట పటిమ, సమితి సభ్యుల స్ఫూర్తి మనందరికీ విదితమే. వైసిపి ప్రభుత్వ పదవీ కాలం ముగుస్తున్న తరుణంలో రానున్న ఎన్నికల్లో మళ్ళీ యస్సీ, యస్టీ, బీసీ మైనారిటీలతో పాటు ప్రతి సామాజిక వర్గాలను మోసం చేసేందుకు సన్నద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి పోరాటాలను సాగించడానికి, రాష్ట్రంలోని ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే సంకల్పంతో రాజకీయ అండగా రానున్న ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు తెలుగుదేశం పార్టీకి ప్రకటించడాన్ని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సమితి గౌరవ సలహాదారులు నాజర్ బాషా తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అనంతం సమితి అధికారిక జెండాను గౌరవ అధ్యక్షులు, మాజీ న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలో సంక్షేమం మాటున ఏనాడూ జరగని తీవ్ర అన్యాయం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అధఃపాతాళానికి వెళ్ళిపోవడం, తీవ్రస్థాయిలో నిరుద్యోగ సమస్యలు, ప్రశ్నించినవారిపై భౌతిక దాడులు ఎక్కువయ్యాయని ధ్వజమెత్తారు. ఈ దాడులను ప్రతిఘటిస్తూ యం.హెచ్.పి.యస్. తమ పోరాటాలను సాగిస్తోంది, అలాగే ప్రభుత్వం ఏదైనా అన్యాయంపై తమ పోరాటాలను సాగిస్తూనే ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రజా ప్రయోజనాల దృష్ట్యా నేడు తమ ప్రయాణాన్ని ఓ రాజకీయ పార్టీతో కొనసాగించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సలహా మేరకు రానున్న ఎన్నికల్లో తమ పూర్తి మద్దతును తెలుగుదేశం పార్టీకి తెలుపుతున్నామని ప్రకటించారు. అలాగే సమితి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపకులు ఫారూఖ్ షిబ్లిని అధ్యక్షులుగా కొనసాగిస్తూ సమితి కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తమ సమ్మతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఫారూఖ్ షిబ్లి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, బిజెపితో గతంలో అధికారికంగా పొత్తులో ఉన్నా కూడా రాష్ట్రంలో ఏనాడు ముస్లిం మైనార్టీలపై ఎటువంటి దాడులు, అసంతృప్తి రాగాలు లేకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండేది. నేడు ముస్లిం మైనార్టీల పక్షపాతి అంటూనే బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల మనుగడను ప్రశ్నార్థకంగా మార్చే వ్యతిరేక చట్టాలైన ఎన్ ఆర్ సి, సిఏఏ, యు సి సి వంటి నల్ల చట్టాలను పార్లమెంటులో సంపూర్ణ మద్దతు ప్రకటించి తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అనధికార పొత్తును ప్రకటించి ముస్లిం మైనార్టీలను ద్రోహం చేశారు. వైసిపి అధినేత జగన్ ముస్లిం మైనార్టీలను నమ్మించి వారి ఓట్లను గంపగుత్తగా వేయించుకుని యావత్తు ముస్లిం సమాజానికి తీవ్ర అన్యాయం చేయడం జరిగిందని ధ్వజమెత్తారు. అలాగే వైసిపి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సామాజిక వర్గాలపై చేసిన దాడులు, అబద్ధపు హామీలతో రాష్ట్ర ప్రజలకు చేసిన మోసాలతోపాటు రాష్ట్రంలోని ప్రతి సామాజిక వర్గాలను చేసిన అన్యాయాలను ఎండగడుతూ జగ్గూ భాయ్ తిరస్కార పత్రం పేరున ఓ శీర్షికను విడుదల చేసి, ఈ శీర్షిక రాష్ట్రంలోని ప్రతి గడపకూ చేరే విధంగా కార్యాచరణ చేపట్టారు. ప్రతి వర్గానికి సామాజిక సేవ, సామాజిక సాధికారత సాధించడానికి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వడం జరిగిందని, రేపటి రోజున ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రాజకీయ ఎదుగుదలకు, సామాజిక అభివృద్ధికి టిడిపి దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు. అలాకాకుండా మైనారిటీలను అన్యాయం చేసే ఏ ప్రభుత్వమైనా తిరస్కరణకు గురవుతాయని సమితి సభ్యులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి, గౌరవ అధ్యక్షులు మాజీ న్యాయమూర్తి ఇంతియాజ్ అహ్మద్, సమితి రాష్ట్ర సభ్యులు మౌలానా హుస్సేన్ అహ్మద్, సలీం పాషా, అబ్దుస్ సలీం, నజీర్ అహ్మద్, అబ్దుల్ రజాక్, నాజర్ బాషా, సగీర్, అన్వర్, మహిళా విభాగం నాయకులు షబానా, మెహపారాలతో పాటు భారీ ఎత్తున రాష్ట్ర సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అంతా కలిసి పనిచేద్దాం

- నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో భారీ చేరికలు
- టిడిపిలో చేరిన 600 వైసీపీ కుటుంబాలు
- వైసీపీని వీడి టిడిపిలో చేరిన ముఖ్యనాయకులు, పంచాయతీ వార్డుసభ్యులు





**మంగళగిరి,కలంకౌంటర్ :** రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ వైపు జనం చూస్తున్నారు. యువగళం సారథి నారా లోకేష్ పూరించిన శంఖారావంతో టిడిపికి స్వచ్ఛందంగా వైసీపీ నేతలు మద్దతు ప్రకటిస్తున్నారు. టిడిపిలో చేరేవారితో మంగళగిరి నియోజకవర్గంలో వైసీపీ పూర్తిగా ఖాళీ అయ్యింది. ఉండవల్లి నివాసంలో ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో 600 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వైసీపీ ముఖ్యనేతలు, పంచాయతీ వార్డు సభ్యులు, ఆలయ కమిటీ చైర్మన్, వివిధ సంఘాల అధ్యక్షులు, సగర కుల పెద్దలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అరాచక వైకాపా సర్కారు పని అయిపోయిందని, టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని, రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తుందని భరోసా ఇచ్చారు. మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరమూ కలిసికట్టుగా పనిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి పట్టణం 22వ వార్డుకి చెందిన వైసీపీ నేత, రాష్ట్ర సగర సంఘం కార్యదర్శి జూటూరు ఏడుకొండలు నేతృత్వంలో 21, 22వ వార్డులకి చెందిన బేతంపూడి గ్రామానికి చెందిన 75 కుటుంబాలు, జొన్నకూటి మల్లేశ్వరి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి. తాడేపల్లి టౌన్ వైసీపీకి చెందిన నాయకులు దారా నాని, ఎనుబర్రి నరేష్ తోపాటు 14వ వార్డుకి చెందిన 50 కుటుంబాలు, వైకాపా నేత మేకా శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి వైసీపీకి చెందిన మాజీ సర్పంచ్ మన్నెం సుజాత- మన్నెం కిశోర్ దంపతులతోపాటు వంద మంది కుటుంబాలకు పసుపు కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. మంగళగిరి మండలం నీరుకొండ గ్రామానికి చెందిన వైసీపీ నేత తాడిబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలు, ఆత్మకూరు గ్రామానికి చెందిన బుడగ జంగాల కులపెద్దలు ఒంటెద్దు రామచంద్రయ్య-ఒంటెద్దు ఆంజనేయులు సమక్షంలో 70 కుటుంబాలు, ఎర్రబాలెం గ్రామానికి చెందిన అభయాంజనేయస్వామి ఆలయ చైర్మన్ వైసీపీ ముఖ్యనేత పలగాని శివప్రసాద్ లు టిడిపి గూటికి చేరారు. దుగ్గిరాల మండలం చింతలపూడి వైసీపీకి చెందిన 2వవార్డు నర్రా శ్రీనివాసరావు, 7వ వార్డు యాదల సాయిలక్ష్మితోపాటు మొత్తంగా 600 కుటుంబాలకు పసుపుకండువాలు కప్పి టిడిపిలోకి నారా లోకేష్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మండల అధ్యక్షులు తోట పార్థసారథి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు కేశంనేని అనిత, మంగళగిరి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా తక్షణ ఆరోగ్య సేవలు

- కర్నూలు సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ కు శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి





**కర్నూలు,కలంకౌంటర్ :** కర్నూలు సర్వజన ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ కు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ లో భాగంగా దేశంలోని పలు ఎయిమ్స్ వైద్య కళాశాలను జాతికి అంకితం చేయడంతో పాటు వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో శంకుస్థాపనల్లో భాగంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం గుజరాత్ రాష్ట్రం రాజ్ కోట్ నుండి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. స్థానిక కర్నూలు వైద్య కళాశాలలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ లో భాగంగా కర్నూలు సర్వజన ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో రూ.23.75 కోట్లతో నిర్మించనున్న 50 బెడెడ్ క్రిటికల్ కేర్ బ్లాక్ ను గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారన్నారు. ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో వచ్చేవారికి తక్షణ ఆరోగ్య సేవలు అందజేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా రోగి వచ్చినప్పటి నుండి వారికి సంబంధించిన వైద్య పరీక్షలు అందజేయడానికి వివిధ రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యానికి పెద్దపీట వేశాయని, ప్రస్తుతం మన ప్రభుత్వ సర్వజన వైద్యశాల రాయలసీమలోనే మెరుగైన వైద్య చికిత్సలు అందించడంలో ముందంజలో ఉందన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డి మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో అత్యవసర వార్డులు తక్కువగా ఉన్నందున రోగులు ఇబ్బందిపడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్య సదు-పాయం అందజేయడానికి గాను క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటు కొరకు ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా రోగులకు పూర్తి స్థాయిలో సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం క్రిటికల్ కేర్ బ్లాక్ కు సంబంధించి ఫైలాన్ ను జిల్లా కలెక్టర్, పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, వైద్యాధికారులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రామగిడ్డయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటరంగారెడ్డి, ఏపీఎంఎస్ఐడిసి ఎస్ఈ రమేష్ రెడ్డి, ఈఈ శివకుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెడన నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేస్తాం.. కాగిత కృష్ణ ప్రసాద్



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పెడన నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయ నింప చేస్తా నని పెడన నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీలో ఉమ్మడి అభ్యర్థి పెడన నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కృష్ణ ప్రసాద్ అన్నారు. పెడన నియోజకవర్గం లో ఉమ్మడి అభ్యర్థిగా కాగిత కృష్ణ ప్రసాద్ ను టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించినప్పటినుంది నియోజకవర్గంలోని తెలుగుదేశం శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నాయి. ఆదివారం ఆయన మాట్లాడుతూ తనకు పెడన సీటు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ తనపై ఎంతో నమ్మకంతో నారా చంద్రబాబు నాయుడు పెడన సీటును అనౌన్స్ చేయడం చాలా సంతోషకరమన్నారు .గతంలో నాపై నమ్మకంతోనే 2019లో సీటు ఇచ్చారని, ఆనాడు ఓడిపోయిన ఆనాటి నుండి నేటి వరకు పార్టీ నటిపెట్టుకొని నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీకార్యక్రమాలు చేసుకుంటూ ఐదు సంవత్సరాలుగా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ వచ్చామన్నారు .ఆ నమ్మకంతోనే పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మరల తనకు సీట్ ఇచ్చారని తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పెడన నియోజకవర్గం ను గెలిపించి చూపుతానని కాగిత ప్రకటించారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో పెడన నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని అన్నారు తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తామని ఆయన పేర్కొన్నారు . తన తండ్రి మాజీ ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు నాటినుండి నేటి వరకు తన కుటుంబం పార్టీని పార్టీకి విధేయులుగా ఉన్నామని తనకు బలమైన టిడిపి క్యాడర్ ఉండబట్టే నాకు సీటు వచ్చిందని నా వెన్నంటే ఉన్న కార్యకర్తలకు నాయకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు టిడిపి కంచుకోట పెడన నియోజకవర్గం అని టిడిపి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లి టిడిపి జనసేన కలయికలో పెడ న నియోజకవర్గం నడిపిస్తానని ప్రజలు తనకు ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు తనకు సీటు కేటాయించడం పట్ల కాగిత కృష్ణ ప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి యువనేత లోకేష్ బాబుకు జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ కు కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రబాబు మాటే శిరోధార్యం: దేవినేని ఉమ



**విజయవాడ,కలంకౌంటర్ :** చంద్రబాబుతో మైలవరం మాజీ ఎమ్మెల్యే దేవినేని ఉమ భేటీ ముగిసింది. అధినేత చంద్రబాబు మాటే శిరోధార్యమని ఉమ మీడియాతో అన్నారు. తాను చంద్రబాబు కుటుంబ సభ్యుడిలాంటి వాడినని చెప్పుకొచ్చారు. కాగా ఈసారి ఉమ నియోజకవర్గం మారుస్తారనే ప్రచారం సాగుతోంది. మైలవరం సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ త్వరలో టీడీపీలో చేరడం దాదాపుగా ఖరారైంది. దీంతో మైలవరం సీటు వసంతకు కేటాయిస్తారని తెలుస్తోంది.

# గుడివాడలో కొనసాగుతున్న టిడిపి ఇంచార్జ్ వెనిగండ్ల రాము పర్యటనలు

- 29వ వార్డులో రాముకు బ్రహ్మ రథం పట్టిన ప్రజానికం.
- క్రేన్ గజమాలలతో వినుత్నంగా రాముకు స్వాగతం పలికిన జనసేన నాయకుడు పాలంకి సారథి.




**గుడివాడ,కలంకౌంటర్ :** స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహానికి నివాళులర్పించి,జోహార్ వి.యం రంగా అంటూ నినాదాలు చేసిన రాము. శ్రీ అనందేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,పర్యటన కొనసాగించిన రాము. భారీ ర్యాలీగా వార్డులో బాబు ష్యురిటి భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన రాము. దుశాలువాలు,జ్ఞాపికలతో రాముకు ఆత్మీయ సత్కారం చేస్తున్న బేతవోలు పెద్దలు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటు, టీడిపి జనసేన సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాము. రాముతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపుతున్న యువత - టపాసులు కాలుస్తూ సందడి. తమ ఇళ్ళ వద్దకు వస్తున్న రాముకు మంగళ హారతులు, పూలమాలలతో స్వాగతం పలుకుతున్న మహిళలు ప్రజానీకం. పలు చోట్ల తమ ఇళ్లలో టీడీపి జనాసెన నేతలకు ఆత్మీయ ఆతిథ్యం ఇస్తున్న స్థానికులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు , అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జిసత్యనారాయణ, లింగం ప్రసాద్ , పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,రూరల్ మండల అధ్యక్షుడు వాసె మురళి, జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్,టీడీపీ నాయకులుముళ్ళపూడి రమేష్ చౌదరి, రాధాకృష్ణ ,కంచనపల్లిసుబ్రహ్మణ్యం , అందుగుల్ల యేసు పాదం ,లింగం చిట్టిబాబు ,కంచర్ల సుధాకర్,గుత్తా చంటి,సయ్యద్ జబీన్,వేసపోగు ఇమ్మానుయేలు ,గడ్డం ప్రకాష్ దాస్, వసంతవాడ దుర్గారావు,నిమ్మగడ్డ సత్యసాయి ,సురగని సూరిబాబు , ,రఫీ,గుడివాడ జోన్స్,షేక్ జానీ షరీఫ్ ,శెట్టిపోగు సైదులు ,మరీదు రాహుల్ ,రెడ్డి అప్పారావు,చీకటి శేషగిరిరావు,పొట్లూరి కృష్ణారావు ,రామిదేని వేణుబాబు ,ఉకోటి శివాజీ ,వడ్డాది నాగరాజు ఆదినారాయణ, కదం శ్రీనివాసరావు, జనసేన నాయకులు చీకటి శేషగిరిరావు, జనసేన నాయకులు%% శ్రీనివాసరావు ,కొదమల గంగాధర్ ,సాయన రాజేష్,బుల్ల కింగ్ ,వేమూరి త్రినాథ్ ,ఇమ్మిడిశెట్టి భాను,పేర్ని జగన్ ,సందు పవన్ , బుల్ల కింగ్ ,గురుకుల వినోదం,నిల్లా సాయికృష్ణ, తూము వెంకటరత్నం,వాసా నవీన్,చింతా రామకృష్ణ , కుప్పినేని శేషవేణి,చందన పార్వతి,అమ్మజాల నాగశ్రీ, మగనబోయిన ప్రభావతి,పేర్ని నాగ ప్రమీల రాణి , నాలి భవాని,అర్జ మోనాలిసా, 29 వార్డు నాయకులు పిన్నేరి విశ్వనాథ్,చీకటి సూర్యనారాయణ, సెనమూరి తిరుపతిరావు,రెడ్డి షణ్ముఖ,సొంటి రామకృష్ణ, ఉమామహేశ్వరరావు, కంచరపల్లి సుబ్రమణ్యం,29వ వార్డు జనసేన బుడమ వీర్రాజు,వానప రెడ్డి రామకృష్ణ,అర్జా కృష్ణ, కొట్టే శివ,మోటేపల్లి రాంబాబు,కంచరపల్లి సీతారాం, సాయి పవన్,వెంకటేష్,శ్రవణం రామారావు, బుడమ వినయ్,అనపర్తి వినయ్ ,కంచనపల్లి నాగేశ్వరరావు,తుమ్మలకొండ సాంబశివరావు , సనా ఫణి కుమార్,బండ్రెడ్డి వెంకటేష్,చందన నాగేశ్వరరావు,మట్లపూడి రామ్మోహన్రావు, జంపా వామనరావు ,అనుమకొండ రాంబాబు, జంపా సురేంద్ర జితేంద్ర,శ్రావణం చిన్ని,మందపాటి శ్యామ్,ఎర్రపోతు సుబ్బారావు,బోయిన శ్రీను, బోయిన నాని,గుడివాడ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు,తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.






టీడీపీ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో గుడివాడ లో జరిగిన ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర నాయకులు.
-గుడివాడ,కలంకౌంటర్ :

# ప్రశాంతంగా గ్రూప్-2 పరీక్షలు : ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్



**విజయవాడ ,కలంకౌంటర్ :** రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్ల మధ్య గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షల నిర్వహణను కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ పర్యవేక్షించారు. గ్రూప్-2 పరీక్షకు 4,83,535 అభ్యర్థులు దరఖాస్తు చేయగా 4,63,517 మంది హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. పరీక్షలో ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదు. చిత్తూరు జిల్లాలో ఫేక్ అడ్మిట్ కార్డుతో పరీక్షకు హాజరైన ఒకరిని పట్టుకున్నారు. నకిలీ హాల్ టికెట్ తయారు చేసిన వ్యవహారంపై పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. ఏ ఉద్దేశంతో నకిలీ హాల్ టికెట్లతో పరీక్ష రాసేందుకు యత్నించారనే అంశంపై పోలీసులు విచారిస్తున్నారు. గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఫలితాలు వీలైనంత త్వరలో విడుదల చేస్తామని ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ తెలిపారు. జూన్, జూలైలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. మార్చి 17న గ్రూప్-1 పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఇంటర్ పరీక్షల వల్ల గ్రూప్-1 పరీక్షకు సెంటర్లకు కొరత వచ్చే అవకాశం లేదన్నారు. గ్రూప్-1 పరీక్షను వాయిదా వదంతులు ఎవరూ నమ్మొద్దన్నారు. పరీక్షలు వాయిదా పడతాయనే వదంతులు నమ్మకుండా అభ్యర్థులు ప్రిపేర్ కావాలన్నారు. మార్చి 17న గ్రూప్-1 పరీక్ష : ఏపీలో గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ముగిసింది. 899 గ్రూప్-2 ఉద్యోగాలకు ఏపీపీఎస్సీ పరీక్ష నిర్వహించింది. పరీక్ష తీరును ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ పర్యవేక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా 4.63 లక్షల మంది ఈ పరీక్ష రాశారని ఆయన తెలిపారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని చెప్పారు. 'చిత్తూరు జిల్లాలో ఫేక్ అడ్మిట్ కార్డుతో వచ్చిన వ్యక్తిని పట్టుకున్నాం. నకిలీ హాల్‌టికెట్ తయారు చేసిన వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నాం. జూన్ లేదా జులైలో గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలు ఉంటాయి. మార్చి 17న గ్రూప్-1 పరీక్ష ఉంటుంది. వాయిదా వదంతులు నమ్మకుండా పరీక్షకు సిద్ధం కావాలని గౌతమ్ సవాంగ్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష

- పరీక్షకు 83.31 శాతం హాజరు : ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్‌టీఆర్ జిల్లా,కలంకౌంటర్ :** ఎన్‌టీఆర్ జిల్లాలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ)- గ్రూప్-2 స్క్రీనింగ్ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జిల్లాలో 54 కేంద్రాల్లో 24,373 మంది అభ్యర్థులకు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయగా 20,304 (83.31 శాతం) మంది పరీక్షకు హాజరైనట్లు వెల్లడించారు. పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన కోఆర్డినేటింగ్, కస్టోడియన్, రూట్, లైజనింగ్ అధికారులు, సూపర్‌వైజర్లు తదితరులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షను విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్‌ఆర్‌టీసీ తదితర శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డిల్లీరావు వెల్లడించారు.

**పరీక్షా కేంద్రాల సందర్శన :** ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్ష జరగ్గా జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆదివారం విజయవాడలోని వివిధ పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీబీ సిద్దార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్, బిషప్ అజరయ్య జూనియర్ కాలేజీ, నలంద డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలిచ్చారు.

# సైనికుడిలా మీలో ఒకడిగా ఉంటు నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా





**గన్నవరం,కలంకౌంటర్ :** విజయవాడ రూరల్ మండలం పీ నైనవరం అంబాపురం గ్రామాలలో గన్నవరం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో బాబు షురిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగం గా పీ నైనవరం గ్రామంలో ని గ్రామస్థులు వెంకట్రావు కి గజమాల్ తో సత్కరించి ఘనంగా స్వాగతించారు అనంతరం యార్లగడ్డ గ్రామంలో టీడీపీ నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు గ్రామంలో పర్యటిస్తూ ప్రతి గడప గడపకి కి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ గ్రామస్తుల కు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గ లో అధికార ప్రభుత్వం లో అధికారాన్ని అనుభవిస్తూ అధికారాన్ని కట్టబెట్టిన అదే ప్రజలపై దాడులు చేస్తూ ప్రజలను భయబ్రతులకు గురి చేశున్నారని రాష్ట్ర ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని టీడీపీ నాయకులు పై దాడులు చేసిన వారిని గాలికి వదిలేసి టీడీపీ నాయకులు పైన అక్రమంగా కేసులు బాణాయిస్తున్నారు అని అన్నారు. అదే విధంగా చంద్రబాబు ఈ రాష్ట్రానికి 2024 ముఖ్యమంత్రి గెలిపించణా అనంతరం చంద్రబాబు సహకారంతో నియోజకవర్గం లో యువతకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు మసాలా నుండి తొమ్మిది నెలల సమయంలో పదిహేను వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పని చేస్తానని యువత కు హామీ ఇచ్చారు. అదేవిధంగా పీ నైనవరం ధూళిపాల దేవేందర్ నిమ్మగడ్డ చిన్ని అల్లూరి సతీష్ నాయకత్వం లో 70 మంది వైసీపీ కి చెందిన కార్యకర్తలు కు యార్లగడ్డ వెంకట్రావు తో టీడీపీ పార్టీ కండువాలు కప్పించి పార్టీలోకి ఆహ్వానించారు.అదేవిధంగా అబాపురం గ్రామ వైసీపీ గ్రామ సర్పంచ్ బాబురావు, గండికోట సీతయ్య ఆధ్వర్యంలో 100 వైసీపీ కార్యకర్తల కు వెంకట్రావు టీడీపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు గొడ్డలి చిన్న రామారావు కృష్ణ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడూ గుజ్జర్లపూడి రామారావు గొడ్డలి సత్యనారాయణ రాజు, పెండ్యాల పుల్లయ్య, పీ నైనవరం టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ బజవాడ రామ కృష్ణ,చప్పుడీ రమేష్ యాదవ్, నబి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడూ పరుచూరి నరేష్ నవీన్ నాయకుల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. .

# పనితీరు సరిగా లేకుంటే మార్చేస్తా

●టికెట్లు వచ్చేశాయనే నిర్లక్ష్యం తగదు● అభ్యర్థుల పనితీరుపై ప్రతివారం సర్వే● టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ● 94 మంది అభ్యర్థులతో వీడియోకాన్ఫరెన్స్



**అమరావతి,కలంకౌంటర్ :** తొలి జాబితాలో సీట్లు పొందిన అభ్యర్థుల పనితీరు సరిగా లేకుంటే మార్చేందుకు ఎంత మాత్రం వెనకాడనని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. 94 మంది అభ్యర్థులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన చంద్రబాబు ప్రతి వారం పనితీరు పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల వరకు ప్రతివారం రోజులకు ఒక సర్వే చేయిస్తా. తేడా వస్తే వేటు తప్పదని తేల్చిచెప్పారు. టికెట్లు వచ్చేశాయనే నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. వచ్చే 40 రోజులు అత్యంత కీలకమన్న చంద్రబాబు. ప్రభుత్వ విధానాలతో పాటు స్థానిక ఎమ్మెల్యేల పనితీరును ఎండగట్టేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని సూచించారు. జనసేన కేడర్‌తోనూ సమన్వయం చేసుకుంటూ ఎన్నికలకు వెళ్లాలని పిలుపునిచ్చారు. 5కోట్ల మంది రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం తెదేపా-జనసేన పొత్తులో పోటీ చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రయోజనాలే ప్రధానంగా, గెలుపే లక్ష్యంగా పార్టీ అభ్యర్థుల ఎంపిక జరిగిందన్నారు. గతంలో ఎప్పుడూ ఇంత ముందుగా అభ్యర్థుల ప్రకటన జరగలేదని గుర్తు చేశారు.

**సమన్వయంతో పనిచేయాలి :** పార్టీ అభ్యర్థులకు సైతం ప్రజల మద్దతు, ఆమోదం ఉండాలని కొత్త విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశానని స్పష్టం చేశారు. ఎవరైనా అసంతృప్తితో ఉంటే ఒకటికి పది సార్లు స్వయంగా వెళ్లి కలవాలని స్పష్టం చేశారు. తానే అభ్యర్థిని కదా అని ఇగోతో వ్యవహరిస్తే కుదరదన్నారు. తటస్థులను కలిసి రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి అన్ని వర్గాల మద్దతు కోరాలని సూచించారు. జనసేన మిత్ర పక్షం కాబట్టి, ఆ పార్టీ నేతలను కలుపుకొని పోవాలని తేల్చి చెప్పారు. జనసేన శ్రేణులు మీతో కలిసి ప్రయాణం చేసేలా సమన్వయంతో వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. 1.3 కోట్ల మంది నుంచి అభిప్రాయాలు తీసుకుని, సర్వేలు పరిశీలించి, సుదీర్ఘ కసరత్తు చేసి అభ్యర్థుల ఎంపిక చేశానని వివరించారు.

**అన్నింటికీ సిద్ధంగా ఉండాలి :** దేశ చరిత్రలో ఏ రాజకీయ పార్టీలో కూడా ఎప్పుడూ ఇటువంటి ప్రయత్నం జరగలేదని, ఒక్క సీటు కూడా ఓడిపోవడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు రాష్ట్రానికి, రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకమన్నారు. ఏ స్థాయిలో కూడా చిన్న తప్పు, పొరపాటు జరగకూడదన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించామని, ఇప్పుడు 99 చోట్ల ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించామన్నారు. జగన్ అహంకారంతో చేసిన విధ్వంసం అతని పతనానికి నాంది కాబోతోందని దుయ్యబట్టారు. చరిత్రలో చూడని విధ్వంస పాలకుడైన జగన్‌ను ఓడించేందుకు జనం సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు. ప్రజలతో ఓట్లు వేయించుకోవాల్సిన బాధ్యత అభ్యర్థులపై ఉందని స్పష్టం చేశారు. జగన్ ఎన్నికలకు సిద్ధంగా లేదన్న చంద్రబాబు, సిద్ధం అని సభలు పెడుతూ అభ్యర్థులను మాత్రం ప్రకటించలేకపోయాడని ఎద్దేవా చేశారు. జగన్ ఎన్నికల్లో గెలుపునకు తన పాలనను నమ్ముకోలేదని, దౌర్జన్యాలు, అక్రమాలు, దొంగ ఓట్లు, డబ్బును నమ్ముకున్నాడని ధ్వజమెత్తారు. ఊహించని స్థాయిలో జగన్ కుట్రలు కుతంత్రాలు చేస్తాడని, అన్నింటికీ సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల వరకు రోజూవారీ చేపట్టాల్సిన ప్రణాళికపై చర్చించారు.

**చంద్రబాబు ఇంటికి సీనియర్ నేతల క్యూ :** ఏపీలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలుగుదేశం – జనసేన కూటమి జెట్ స్పీడులో దూసుకెళ్తున్నాయి. వ్యూహంలో భాగంగా శనివారం నాడు ఈ రెండు పార్టీల అధినేతలు కలిసి తొలి జాబితా విడుదల చేసిన విషయం తెలిసిందే. అధికార వైసీపీ అభ్యర్థులను ఢీకొట్టేలా టీడీపీ – జనసేన అభ్యర్థులను ప్రకటించారు. అయితే తొలి జాబితాలో పేరు దక్కని సీనియర్ నేతలను తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్లాన్‌లో భాగంగా ఆదివారం ఉండవల్లిలోని నివాసానికి ఆయా నేతలు రావాలని పిలిపించారు. చంద్రబాబును వారు కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే ఆలపాటి రాజా, బొడ్డు వెంకటరమణ, పిల్లా గోవింద్, దేవినేని ఉమా, గంటా శ్రీనివాస్ కలిశారు. సీనియర్లకు టికెట్‌ను ఎందుకు ఇవ్వలేకపోతున్నామన్న విషయాన్ని నేతలకు చంద్రబాబు వివరించారు. కొంతమంది సీనియర్లకు నియోజకవర్గాన్ని ఎందుకు మార్చాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నది నేతలకు వివరిస్తున్నారు. పొత్తుల్లో భాగంగా కొన్నిచోట్ల సీనియర్లు త్యాగాలు చేయక తప్పదని చంద్రబాబు నేతలకు సూచించారు. చంద్రబాబుతో భేటీ అనంతరం నేతలు హర్షం వ్యక్తం చేశారు. కాగా సీనియర్ నేతలు దేవినేని ఉమామహేశ్వరరావు, గంటా శ్రీనివాస్‌లతో చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. ఈ చర్చల్లో కొన్ని కీలక అంశాలను నేతల దృష్టికి చంద్రబాబు తీసుకు వచ్చారు. గంటాను చీపురుపల్లి నుంచి పోటీ చేయాలని ఆదేశించారు. అయితే భీమిలి టికెట్‌ను గంటా కోరినట్లు సమాచారం. అయితే ప్రత్యామ్నాయంగా మాడుగుల, చోడవరం సెగ్మెంట్లల్లోనూ గంటా పేరును చంద్రబాబు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

**దేవినేని సీటుపై ఉత్కంఠ :** అయితే తొలి జాబితాలో దేవినేని ఉమా పేరు లేకపోవడంపై జిల్లా వ్యాప్తంగా టీడీపీ నేతల్లో ప్రధానమైన చర్చ జరుగుతోంది. స్థానిక వైసీపీ ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ త్వరలో టీడీపీలో చేరుతారంటూ విస్తృత ప్రచారం జరుగుతోంది. కృష్ణ ప్రసాద్ కూడా మైలవరం సీటు ఆశించడంతో ఉమా సీటుపై ఉత్కంఠ నెలకొంది. మైలవరం లేదా పెనమలూరు నియోజకవర్గంలో దేవినేనికి ఏదో ఒకటి ఇస్తారంటూ జిల్లావ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది.

## ఈనెల 29వ తేదీన ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి - జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు





**పామర్రు,కలంకౌంటర్ :** ఈ నెల 29 వ తేదీన కృష్ణాజిల్లా పామర్రులో జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. ఆదివారం సాయంత్రం పామర్రు లోని ఆరెపల్లి కళ్యాణ మండపంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి వారికి అప్పగించిన విధులను ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రోటోకాల్ నిబంధనలు మేరకు పకడ్బందీగా ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలన్నారు. అంతరం కార్యక్రమం జరిగే ప్రధాన వేదిక, హెలిపాడ్ , రోడ్ షో మార్గాన్ని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), పలువురు జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. గ్యాలరీ పార్కింగ్, బ్యారికేడింగ్, సభాస్థలి వద్ద ఏర్పాట్లు తదితర అంశాల గూర్చి చర్చించారు. అదేవిధంగా కార్యక్రమం జరిగే సమయంలో విద్యుత్ కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. వేదిక సమీపంలో అంబులెన్స్, అవసరమైన మందులు, ప్రత్యేక వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమం ప్రారంభం నుంచి చివరి వరకు హాజరైన ప్రజలకు తాగునీరు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా, ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయాం ఆస్మి జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఏఎస్పి (అడ్మిన్), జి.వెంకటేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, జడ్పీ సీఈఓ జ్యోతిబసు, ఉయ్యూరు, గుడివాడ, మచిలీపట్నం ఆర్డిఓ లు, డి రాజు, పి పద్మావతి, ఎం. వాణి, డ్వామా , డిఆర్డిఏ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు జీవ సూర్య నారాయణ, పిఎస్ఆర్ ప్రసాద్, సువర్ణ, డీఎస్పీ పి.శ్రీకాంత్, డిపిఓ నాగేశ్వర నాయక్, డిఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతాబాయి, రహదారులు భవనాల ఈఈ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఈఈ భాస్కర్ రావు, రోడ్డు రవాణా సంస్థ మచిలీపట్నం డిపో మేనేజర్ పెద్దిరాజుతో పాటు పలు శాఖల అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## సైకిల్ ఎక్కనున్న వైసీపీ నేత నాలి మాధవ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థి కొల్లు రవీంద్రని కలిసిన వైసీపీ కార్పొరేటర్ శారద భర్త నాలి మాధవ. కొల్లు రవీంద్రకు శుభాకాంక్షలు తెలిపిన మాధవ. త్వరలో టీడీపీలో చేరే అవకాశం ఉంది.


## లోకేశ్ ను ఏదైనా చేస్తారన్న భయంతో అలా అన్నా : నారా భువనేశ్వరి



**గుంటూరు,కలంకౌంటర్ :** టీడీపీ అధినేత చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి నిజం గెలవాలి యాత్ర సందర్భంగా ఓ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యల వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. లోకేశ్ యువగళం పాదయాత్ర చేస్తానన్నప్పుడు ఓ తల్లిగా తాను వద్దని చెప్పానని వెల్లడించారు. మానవత్వం మచ్చుకు కూడా లేని రాక్షసులు తనను ఏదైనా చేస్తారన్న భయంతోనే అలా అన్నానని వివరించారు. కానీ లోకేశ్ అడుగు ముందుకే వేశాడని గుర్తుచేసుకున్నారు. అమ్మా నేను ఇంట్లో కూర్చున్నా వాళ్లు ఏమైనా చేయగలరు, తెలుగుదేశం పార్టీకి ఇప్పుడు నా అవసరం ఉందంటూ పాదయాత్ర చేశాడని నారా భువనేశ్వరి వెల్లడించారు. కార్యకర్తలే తనకు అండ అని చెప్పాడని, ఇప్పుడు మీ అందరినీ చూస్తుంటే ఆ నిర్ణయం కరెక్టేననిపిస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని కాపాడడానికి చాలా కుటుంబాల నుంచి సైన్యంలోకి వెళుతుంటారని, లోకేశ్ ను కూడా అలాంటి ఓ సైనికుడిగానే భావించానని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ కు నా బిడ్డ అవసరం ఉందని, అతడు ఆంధ్రప్రదేశ్ ను కాపాడతాడని నాకు నమ్మకం ఉందని తెలిపారు. నాకు మా ఆయనపై ఎంత నమ్మకం ఉందో, నా బిడ్డ మీద కూడా అంతే నమ్మకం ఉంది. అతడు తప్పకుండా మీ అందరినీ ముందుకు తీసుకెళతాడని విశ్వసిస్తున్నానని స్పష్టం చేశారు.

## సామాజిక సమస్యలపై మానవతా వాదులు దృష్టి సారించాలి

● డివి రావు చైర్మన్ ఐఏఎస్ అకాడమీ



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** మానవతా వాదులందరూ సామాజిక సమస్యలపై దృష్టి సారించాలని ఐఏఎస్ అకాడమీ చైర్మన్ విద్యావేత్త డివి రావు అన్నారు. మచిలీపట్నం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పరాసుపేటలో జరిగిన కార్యక్రమంలో డివి రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు విద్య ఒక్కటే ఆసరాగా నిలుస్తుందన్నారు. మచిలీపట్నం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు పి సాయికృష్ణ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సీతాల ప్రసాద్, మచిలీపట్నం శాఖ కార్యదర్శి బాబ్జీ, విశ్రాంత ప్రిన్సిపాల్ ఎం రాధాకృష్ణ మూర్తి, విశ్రాంత ఎంఈవో కారుమూరి రాజేంద్ర ప్రసాద్, పివి ఫణి కుమార్, కాపవరపు చంద్రశేఖర్, కాగిత సాంబశివరావు, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మట్టా రాధా కృష్ణ మూర్తి, కారుమూరి రాజేంద్ర ప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. వాడవాడలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని, పేద విద్యార్థులను ఆదుకోవాలని వక్తలు పేర్కొన్నారు.

## తిరుమల పవిత్రతకు వైసీపీ భంగం కలిగిస్తుంది

● తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్



**అమరావతి,కలంకౌంటర్ :** తిరుమల పవిత్రతకు వైసీపీ ప్రభుత్వం భంగం కలిగిస్తుందని తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార కమిటీ కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ అన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూదేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో దేవాలయాలు, పూజారులపై దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. తిరుమలలో కైంకర్యాలు సంక్రమంగా జరగడం లేదని రమణ దీక్షితులు స్టేట్‌మెంట్ ఇస్తే ఆయనపై జగన్ ప్రభుత్వం కేసు పెట్టిందని విరుచుకుపడ్డారు. రమణ దీక్షితులను బెదిరించి, భయ పెట్టి తాను ఆ మాటలు అనలేదని ఆయనతో చెప్పించారని అన్నారు. రమణ దీక్షితులు ఎన్ని ఆరోపణలు చేసినా తిరుమల ప్రతిష్ఠతకు ఎలాంటి భంగం కలగ కూడదనే మంచి మనస్సుతో రమణ దీక్షితులపై గత టీడీపీ ప్రభుత్వం కేసు పెట్టలేదని గుర్తుచేశారు. టీటీడీ, మానస్ ట్రస్ట్ ఆస్తులపై ఉన్న శ్రద్ధ రాష్ట్రాభివృద్ధిపై జగన్ రెడ్డికి లేదని ధ్వజమెత్తారు. అన్యమతస్తులకు ప్రధాన బాధ్యతలు అప్పగించి తిరుమల సాంప్రదాయాలను మంటగలిపారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో హిందూ మతాన్ని గౌరవించే, పరిరక్షించే చంద్రబాబుకు ప్రజలు ఓటేసి జగనాసురుడిని రాష్ట్రం నుంచి తరిమేద్దామని బుచ్చి రాంప్రసాద్ హెచ్చరించారు.

## శ్రీ అంకమ్మ తల్లి ఆలయ అనివేటి మండప నిర్మాణానికి రూ 10116/-లు విరాళం



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామదేవత ఆదిపరాశక్తి శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరు కోట్ల రూపాయలతో మొదటి దశ నిర్మాణం పూర్తయింది. 4 కోట్ల రూపాయలతో నిర్మించే అనివేటి మండపనిర్మాణానికి ఆదివారం కీర్తిశేషులు చీదెళ్ల సత్యనారాయణ ధర్మపత్ని సౌభాగ్య లక్ష్మి పేరు మీద వారి కుమారుడు చీదెళ్ల రాజా రూ 10,116/-లు విరాళాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా శ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించిన భక్తులకు వారి కుటుంబ సభ్యులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు, పిడికిటి వెంకటేశ్వర్లు అన్నారు.

## శంకుస్థాపన



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నగర పాలక సంస్థ పరిధిలోని 5 వ డివిజన్ లో లకు సుమారు 87.50 లక్షల రూపాయలతో ముడా నిధులు మరియు గడప గడప నిధులతో రోడ్లు,డ్రైన్ మరియు పార్క్ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించిన మచిలీపట్నం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) . ఈ కార్యక్రమంలో నగర మేయ-ర్ చిటికిన వెంకటేశ్వరమ్మ ,డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి ,పట్టణ అధ్యక్షులు షైక్ సిలర్ దాదా ,సీనియర్ నాయకులు శీలం బాబ్జి ,5 వ డివిజన్ కార్పొరేటర్ వేముల గాంధీ ,5 వ డివిజన్ ఇంచార్జ్ వేముల వన బాబు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ డివిజన్ల ఇంచార్జ్ లు,పార్టీ నాయకులు ,పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## విచారణకు హాజరు కాలేను : సీబీఐకి ఎమ్మెల్సీ కవిత లేఖ



**హైదరాబాద్,కలంకౌంటర్ :** విచారణకు సోమవారం హాజరు కాలేనని భారాస ఎమ్మెల్సీ కవిత సీబీఐకి లేఖ రాశారు. 41ఏ నోటీసులు ఉపసంహరించుకోవాలని కోరారు. సీబీఐకి సమాచారం కావాలంటే వర్చువల్ పద్ధతిలో హాజరవుతా. ముందే నిర్ణయించిన కార్యక్రమాల దృష్ట్యా విచారణకు హాజరుకాలేను. 41ఏ నోటీసులు ఇవ్వడం సబబు కాదు. గతంలో సెక్షన్ 160 ద్వారా నోటీసు ఇచ్చారు. గత నోటీసుకు ప్రస్తుత సెక్షన్ 41ఏ నోటీసు పూర్తి విరుద్ధం. సెక్షన్ 41ఏ ద్వారా ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదు. నోటీసు జారీ చేసిన సందర్భం కూడా ఆలోచింపజేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అనేక ప్రశ్నలకు తావిస్తోందని లేఖలో పేర్కొన్నారు.

## కందుకూరులో విశ్వబ్రాహ్మణ నూతన కమిటీ ఎన్నిక



**కందుకూరు,కలంకౌంటర్ :** నెల్లూరు జిల్లా కందుకూరు పట్టణంలో రాళ్ల వీధిలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గుడిలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు ఖజానా శేషయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన కమిటీ లిగౌరవ అధ్యక్షులులి తిరువలూరి కృష్ణమాచారి గా, కామెర్ల విజయ్ కుమార్ ఆచారి, కామెర్ల వెంకటేశ్వర్లు, అధ్యక్షులు వడ్లమాని శేఖర్ ఆచారి, లిఉపాధ్యక్షులులి మధిర మధు ఆచారి, మధువరం వెంకటేశ్వర్లు ఆచారి, కందుకూరి బ్రహ్మం ఆచారి, లిప్రధాన కార్యదర్శిలి విప్పగుంట గురవయ్య చారి , నియోజకవర్గంలో ఎంతో ఉత్సాహవంతమైన ఆసక్తిపరుడు అల్లూరి చంద్రశేఖర్ ను లియువజన అధ్యక్షులుగాలి ఎన్నుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ కమిటీ క్రమం తప్పకుండా పలు కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అలాగే చేరిన కమిటీ సభ్యులందరి చేత ప్రమాణ స్వీకారం చేయించి. అనంతరం నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు పరిధిలో ఉన్న విశ్వ బ్రాహ్మణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరంగ రామానుజ సుప్రభాత గోష్ఠి ట్రస్ట్ ట్రస్ట్ ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవకి

**గుంటూరు,కలంకౌంటర్ :** శ్రీరంగం పుణ్యక్షేత్రంలో శ్రీ రంగనాయకులు భక్తులచే నిర్మిస్తున్న శ్రీరంగ రామానుజ సుప్రభాత గోష్ఠి ట్రస్ట్ ఫౌండర్ ట్ర ట్రస్టి సమావేశంలో క్రేన్ వక్కపొడి అధినేత గ్రంధి కాంతారావు తో కలిసి వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవికి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జేబీ కోటేశ్వరరావు సభ నిర్వహణలో జరిగిన సమావేశంలో ఫౌండర్ చైర్మన్ చుండూరు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి చౌట ఉమామహేశ్వరరావు, కోశాధికారి గుడివాడ ముత్యాలరావు పాల్గొన్న సమావేశంలో దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీరంగం పుణ్యక్షేత్రంలో మన ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు నూతన సత్రం నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 108 వైష్ణవ క్షేత్రాల్లో ప్రముఖ క్షేత్రం అని అన్నారు. శ్రీరంగం పుణ్యక్షేత్రంలో మన పేరున స్థలము ఉండటం వైకుంఠంలో స్థానం ఉన్నంత పుణ్యమని దేవకి అన్నారు. కావున ఈ సత్రానికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ముఖ్య అతిధుల అమూల్యమైన సలహాలను ట్రస్టీలకు అందజేశారు. అనంతరం దేవకి వెంకటేశ్వర్లను, గ్రంధి కాంతారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజేటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లి అని వేటి మండప నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 6 కోట్ల రూపాయలతో మొదటి దశ నిర్మాణం పూర్తయింది. రెండవ దశ నిర్మాణంలో భాగంగా అమ్మవారి ఆలయం ముందు నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించే అని వేటి మండపం నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆదివారం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అనివేటి మండప నిర్మాణపనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అలివేటి మండప నిర్మాణం పనులు నాణ్యతలో, ఫినిషింగ్ లో రాజీ లేకుండా త్వరగా పూర్తి చేయాలని శిల్పి శ్రీనివాస్, ఉమాశంకర్ కు సూచించారు. అదేవిధంగా అమ్మవారి ఆలయంలో అక్కడక్కడ కొన్ని చిరుపాటి పనులు మిగిలి ఉన్నాయని వాటిని కూడా వెంటనే పూర్తిచేయాలని శిల్పి తో చెప్పారు. ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి ఆలయ ప్రాంగణం మొత్తం తిరిగి ఆలయాన్ని పరిశీలించి ఆలయ శిల్పి శ్రీనివాస్ కు కొన్ని సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకునిప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొండూరి వసంతరావు, కొడాలి కోటేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు,ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచులు ఆవుల మాధవరావు, గంగవరపు వెంకటరావు, కుమ్మర బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com